

బులుసు వెంకటేశ్వర్లు

'ఏమోయ్ శ్రీరామమూర్తీ అప్పుడే వెళ్ళిపోతున్నావేమి టెంటికి కాస్త ఆగు' అంటూ పలకరించాడు ప్రకాశం అప్పుడే నిర్మలతో ఏదో మాట్లాడి వెళ్ళబోతున్న శ్రీరామ్మూర్తిని.

శ్రీరామ్మూర్తి ఆగాడు.

'ఏమిటి విశేషం అంత తీరుబడిగా ముచ్చటించు కుంటున్నారు.' వెళ్ళిపోతున్న నిర్మల వంక చూస్తూ అడిగాడు ప్రకాశం శ్రీరామ్మూర్తి దగ్గరగావచ్చి.

శ్రీరామ్మూర్తి నొసలు చిట్లించాడు 'ఏమిటి' నీ వాగుడన్నట్లు ప్రకాశంకేసి చూస్తూ.

'మధ్యలో పానకంలో పుడకలాగా వచ్చాను కాబోలు' గుడ్లు మిటకరిస్తూ అన్నాడు ప్రకాశం.

'ప్రకాశం నీకీమధ్య పిచ్చి పడుతున్నట్లుంది.'

'అవునులే శ్రీరామ్మూర్తీ! నీతోకూడా తిరుగుతున్నందుకు మంచిమంచిపేర్లే పెడుతున్నావు.'

ప్రకాశం సీరియస్ ‌గాచూసి శ్రీరామ్మూర్తికి నవ్వొచ్చింది.

'ఊరికే అన్నాను లేవోయ్ మరీ అంత బాధపడకు'. కాస్త కాఫీ త్రాగి పోదామా? ఈ ఊరడింపుతో ప్రకాశం చల్లబడ్డాడు.

నాయర్ కేంటిన్లో తృప్తిగాతిని బైట పడ్డాక సిగరెట్టు కొట్టుకేసి ఆశగా చూశాడు ప్రకాశం. శ్రీ రామ్మూర్తి రెండు సిగరెట్లు కొని ఒకటి ప్రకాశానికిచ్చి తనూ ఒకటి ముట్టించుకున్నాడు.

'సరేగాని శ్రీరామ్మూర్తీ మీ నిర్మలేం అంటోంది?'

సిగరెట్టు పొగ అందంగా రింగురింగులుగా వదులుతూ అన్నాడు ప్రకాశం. ఉలిక్కిపడ్డాడు శ్రీరామ్మూర్తి.

'ప్రకాశం! నువ్విలా మాట్లాడ్డం ఏం బాగోలేదు' కొంచం బాధగానే ధ్వనించిందతని కంఠం.

'సరేలేవోయ్. ఈ దాగుడు మూతలెందుకూ? నీతో తప్ప ఇంకెవరితోటీ మాట్లాడదు కదా ఆ మహారాణీ! అందులోనూ కాస్త ఎర్రగా బుర్రగా ఉన్నావాయె. అహా! నేనన్నానికాదూ ఎవరికేనా ఏమనిపిస్తుందో చెప్పు.' నవ్వాడు ప్రకాశం.

శ్రీరామ్మూర్తికి చాలా చిరాకు కలిగింది.

'ఇంక నవ్వకు ప్రకాశం. నా సంగతి తెలిసుండికూడా నువ్విలా మాట్లాడుతుంటే చాలా ఆశ్చర్యంగా ఉంది' చాలా బాధపడుతూ అన్నాడు శ్రీరామ్మూర్తి.

'అందంగా ఉన్న ఆడది వెంటబడి తిరు

గుతూవుంటే మడికట్టుకుని కూర్చున్నా నంటుంటే నాకూ చాలా ఆశ్చర్యంగానే ఉంది మరి.'

శ్రీ రామ్మూర్తి కొనిచ్చిన సిగరెట్టు ఆఖరిదమ్ము పీల్చి అవతలపారేస్తూ అన్నాడు ప్రకాశం.

వళ్ళంటుకుపోయింది శ్రీరామ్మూర్తికి. 'వెధవ! ఎలా వాగుతున్నాడో' అనుకున్నాడు మనసులో.

'ఐతే ప్రకాశం! నీ కేమిటంత యింట్రెస్టు? అలా బాధపడిపోతున్నావ్' కొంచెం కోపంగానే అన్నాడు శ్రీరామ్మూర్తి.

'నాలాంటి వాళ్ళకింత రెస్టు ఉన్నా లాభమేమిటోయ్! నాలాంటివాళ్ళకు తెగింపు ఉన్నా ఛాన్సురాదు నీలాంటివాళ్ళకు ఛాన్సు వచ్చినా...అదే నువ్వన్నమాట నిజమేఐతే... చొరవ ఉండదు.'

'ప్రకాశం!..' కోపంగా ఏదో అనబోయాడు శ్రీ రామ్మూర్తి.

'ఐనా నే చూడటంలేదూ! వెధవది! ఆఫీసులో చేరినప్పట్నుంచి నీతో ఎంత చనువుగా ఉంటోంది! మేమెవళ్ళమూ మనుష్యులం కామనుకుందో ఏమో! మేమేదన్నా పలకరిస్తే మాట్లాడితే నోటి ముత్యాలు రాలిపోతాయేమో అన్నట్లు ఊఁ! ఆఁ! అంటుందా వన్నెలాడి. నాకేం నమ్మకంలేదు శ్రీ రామ్మూర్తి నీ వ్యవహారం.'

'ప్రకాశం!' ఈసారి గట్టిగా అరిచాడు శ్రీరామ్మూర్తి.

'ఐయామ్‌సారీ శ్రీరామ్మూర్తి! నాకు నిజంగానే ఈర్ష్యగా ఉంది. ఏం చెయ్యమంటావ్ చెప్పు బ్రహ్మచారి ముండావాణ్ణి కదా. పెళ్ళి చేసుకుందామనుకున్నాను. ఏదీ నాకేసి ఒక్కసారి ఒక్కటంటే ఒక్కసారి తిరిగి చిరునవ్వు నవ్విందా?! ఏమిటో! ఎంత వ్యవహారం లేకపోతే అలా పూనుకుని తిరుగుతుంది నీతో!' కసంతా తీర్చుకున్నట్లు గబగబా అనేసి ప్రక్కకు తిరిగాడు ప్రకాశం. శ్రీరామ్మూర్తి కొంచెం దూరంతో నెమ్మదిగా అడుగులేస్తూ కనుపించాడు.

రెండడుగులు వెనక్కివేసి 'ఇక్కణ్ణుంచి మనదార్లు వేరుగా శ్రీరామ్మూర్తి! అవకాశం సద్వినియోగంచేసుకోడం నేర్చుకో!' అంటూ గబగబా నడిచి వెళ్ళిపోయాడు ప్రకాశం.

శ్రీరామ్మూర్తి నడుస్తున్నవాడల్లా ఆగిపోయాడు.

'ఎంతెంత మాటలనేశాడు ప్రకాశం. ఎన్నాళ్ళనుంచి దాచుకున్నాడో ఈకుళ్ళంతా! మనుష్యుల్నింత చీప్‌గా ఎలా ఎస్టిమేట్ చేస్తారో ఛీ ఛీ!'

శ్రీరామ్మూర్తి మనసంతా పాడయింది.

'నయం తనవైతే ఎలాగో సరుకుంటాడు. పాపం నిర్మల సంగతి ఏమైనా నిర్మలతో ఇక ముభావంగా ఉండటం మంచిది. పెళ్ళి కావలసిన పిల్ల' శ్రీరామ్మూర్తిని ఆలోచనలు తేనెటీగల్లా ముసురుకున్నాయి.

పరధ్యానంగా ఇంటికి వచ్చిన భర్తను చూసి ఆశ్చర్యపోయింది శ్యామల.

ఎప్పుడూ నవ్వుతూ త్రుళ్ళుతూ ఉండే ఆ ముఖంలో నవ్వేమైపోయింది ?

'ఏమండీ ఏమిటి ఇవాళలా ఉన్నారు?' ఆదుర్దాగా అడిగింది శ్యామల.

'అబ్బే ఎలా ఉన్నాను బాగానే ఉన్నానే!' నవ్వు తెచ్చిపెట్టుకుంటూ అన్నాడు శ్రీరామ్మూర్తి లోపలకు దారితీస్తూ.

బట్టలు మార్చుకుని ముఖం కడుక్కుని వచ్చాడు శ్రీ రామ్మూర్తి. ప్రకాశం అన్న మాటలు గుర్తుకువచ్చి చాలా బాధగానూ చిరాకుగానూ ఉంది.

శ్యామల వేడివేడి కాఫీ తీసుకువచ్చింది. శ్రీరామ్మూర్తి మాట్లాడకుండా తీసుకున్నాడు. శ్యామలకు భర్తవైఖరి ఏమాత్రం అర్థం కాలేదు.

శ్రీరామ్మూర్తి నుదిటిమీద చిరుచెమటలు పడుతున్నాయి. ఎంతెంత మాటలనేశాడు ప్రకాశం!

'ఏమండీ ఇవాళ ఇలా ఉన్నారు ? ఏమయిందో చెప్పరూ?'

చీర చెంగుతో భర్త నుదిటిమీద స్వేద బిందువుల్ని తుడుస్తూ ప్రాధేయపడింది శ్యామల.

'ఏమీలేదు శ్యామలా! నిజం.! ఊరికే కొంచం డల్‌గా ఉన్నానంతే' ఏదీ త్వరగా తయారవ్వు బీచ్‌కి పోదాం' చిరునవ్వు తెచ్చుకుంటూ భార్యను సముదాయించాడు శ్రీ రామ్మూర్తి.

బీచ్‌లో శ్యామల చెప్పే కబుర్లు వింటూ నడుస్తున్నాడు శ్రీరామ్మూర్తి.

'మూర్తిగారూ! నిమ్మళ్ళే మూర్తి గారూ!' అన్న పిలుపుతో శ్యామలతోబాటు శ్రీ రామూర్తి కూడా వెనక్కి తిరిగి చూశాడు. నిర్మల!

'ఏమండీ పిలుస్తున్నా వినిపించుకోకుండా వెళ్ళిపోతున్నారే' అంటూ నవ్వు ముఖంతో దగ్గరగా వచ్చింది.

శ్రీ రామ్మూర్తికి క్షణంపాటు ఏం చెయ్యాలో తోచలేదు. శ్యామల ముఖంలోకి చూశాడు. ఆమె మొహంలో ఏ భావమూ కనిపించలేదు.

'అయామ్ సారీ నిజంగా వినిపించలేదు' నెమ్మదిగా అన్నాడు శ్రీ రామమూర్తి.

నేనివాళ చాలా లక్కీ! మీ శ్రీమతి గారు కూడా కనుపించారు. అయినా మూర్తి గారూ ఇదేం మర్యాదండీ మీ శ్రీమతికి పరిచయం చెయ్యనే లేదు' అంటూనే 'నాపేరు నిర్మల మీ శ్రీవారి ఆఫీసులోనే నేనూ పనిచేస్తున్నాను' అని తనకుతానే పరిచయం చేసుకుంది నిర్మల.

'చాలా సంతోషం. నాపేరు శ్యామల. మా శ్రీవారికీమధ్య పరధ్యానం బాగా అలవాటయిందిలెండి' నవ్వుతూ అంటూ శ్రీరామ్మూర్తి మొహంలోకి చూసింది శ్యామల.

శ్రీ రామ్మూర్తి కళ్ళప్పగించి చూస్తూ ఉండిపోయాడు.

'భార్యాభర్తలిద్దరూ షికారుకు వచ్చినట్లున్నారు. మరి నేను వెళ్తాను. 'చేతులు జోడించి ఇద్దరికేసిచూస్తూ అంది నిర్మల.

'ఫర్వాలేదు రండి కాసేపు సరదాగా కాలక్షేపం చేద్దాం' చనువుగా అంది శ్యామల. ఏమవాలో తెలియక 'అవునేను' అన్నాడు శ్రీ రామ్మూర్తి.

శ్రీరామ్మూర్తిని మర్చిపోయినట్లుగా ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ నడవసాగారు శ్యామలా నిర్మలాను. ఎంతోకాలం నుంచి స్నేహమున్నట్లు కలిసిపోయారు, అనుకున్నాడు నెమ్మదిగా వాళ్ళవెనకే నడుస్తున్న శ్రీరామ్మూర్తి. నిజానికి అతనికి చాలా కోపంగాఉంది నిర్మలమీద. ఎవరినైతే మర్చిపోదామని భార్యను తీసుకుని బీచ్‌కి వచ్చాడో ఆమె బీచ్‌లో కనిపించడం మానుతున్న పుండును రేపినట్లయింది.

'ఇక్కడ కాసేపు కూర్చుందామా?'

# హెడన్సా





మూల వ్యాధులకు.

ప్రతి చోట దొరుకును

## 35 ఎం. ఎం. హోమ్ సినీ ప్రొజెక్టర్

మీ యింటిలోనే సినిమా చూచి ఆనందించండి. మీరు కోరిన చిత్రమును మీ గదిలో తెరమీద టార్చి లేక



ఎలెక్ట్రిసిటీ సహాయంతో చూడవచ్చును. సినిమాలోవలె పూర్తి సైజు చిత్రముల నటన,నాట్యం చూడవచ్చును. స్లైడ్స్‌కూడ ప్రదర్శింపవచ్చును. ధర: రు22–50. వి.పి.పి.చార్జి రు4–50; 20 అ॥ ఫిలిం ఉచితం.అదనపుఫిలిం గజం2ర్సై. స్పెషల్ స్క్రీన్‌గుడ్డ రు. 4

JAPAN AGENCIES (WAPT-27)

Beat No. 13. Aligarh.

## ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్

లైసెన్సు అక్కరలేదు. అమెరికన్ మోడల్. దొంగలు, క్రూరమృగముల నుండి రక్షించుకోండి. ఉల్లాస ప్రయాణాలు, యాత్రలు, నాటకాలకు ప్రశస్తమైనది. ఆటోమేటిక్ 50 షాట్లు పేల్చుటకు




కలదు. తేలికైనది. ఇందుమండి వెలువడు నిప్పురవ్వలు మిమ్మును కాపాడును. ధర: 50 షాట్లు జర్మన్ మోడల్ నెం. 99 రు.15/50. వి.పి.పి. చార్జీలు రు. 2/50. లెదర్ కేస్ రు.3/50. అదనపు షాట్లు 100కి రు. 5/-

JAPAN AGENCY (WAPT-15)

PHAPALA, ALIGARH.

### రెండు రత్నాలు

Licenced under M. & T. P. Act — Rule (83)

వీర్యస్తంభనము—Tonic Pills&Oil: కుదురుటకై పైకి వాడునవి (1) కోర్సు 20 రోజులకు రూ.32లు - స్పెషల్ కోర్సు రూ.47 పైకం M.O. పంపాలి—వి. పి. లేదు.

డా. రత్నం సన్స్, (Estd 1904)

వాలకపేట బిల్డింగ్స్, New ఆజంపూరా మార్కెట్ వద్ద, హైదరాబాద్—36 ఆం. ప్ర.


# భ్రమ

హఠాత్తుగా మధ్యలో ఆగి ప్రశ్నించింది శ్యామల వెనుక వస్తున్న భర్తనుద్దేశించి. అలాగే అన్నట్లు తలూపి ఇసుకలో కవాలి బడ్డాడు శ్రీ రామ్మూర్తి. వెళ్ళిపోతానన్న దాన్ని వెళ్ళనివ్వకుండా నిర్మలను ఆపినందుకు శ్యామలమీద కూడా మంటగానే ఉంది శ్రీరామమూర్తికి. భర్త వైఖరి గమనించనట్లుగానే నవ్వుతూ ఏమిటేమిటో మాట్లాడేస్తోంది శ్యామల నిర్మలతో.

'మూర్తిగారూ మరీ అలా మాట్లాడకుండా కూర్చున్నారేమిటి' నిశ్శబ్దంగా కూర్చున్న శ్రీరామ్మూర్తికేసి తిరిగి అంది నిర్మల. ఆమెకేసే చూస్తున్న శ్రీరామమూర్తి చటుక్కున చూపుమరల్చుకుంటూ 'మీరు మాట్లాడుకుంటుంటే వింటున్నానుగా. చూశారా సముద్రం ఎంతబాగుందో' అన్నాడు మరేం అనాలో తోచక.

'అవును! కెరటాలు వచ్చిపోతుంటే చాలా బావుందికదూ ఏమండీ మనిద్దరం అలా నీళ్ళదగ్గరకు వెళ్దామా' అంది శ్యామల వెంటనే లెమ్మన్నట్లు నిర్మల చెయ్యిపట్టుకుంటూ.

'వద్దు వద్దు' అందామనుకున్నాడు శ్రీరామ్మూర్తి. అతనికి నీళ్ళంటే చాలా భయం. అంతలోకే నిర్మలా శ్యామలా ఒకళ్ళచేయి ఒకళ్ళు పట్టుకుని నీళ్ళదగ్గరగా వెళ్ళిపోయారు చిన్నపిల్లల్లా.

శ్రీరామమూర్తి వాళ్ళిద్దర్నీ చూస్తూ కూర్చున్నాడు. శ్యామల విషయం అతనికి అర్థంకాలేదు. తననుకాని అనుమానించడం లేదుకదా! అంత అనుమానమున్న మనిషైతే నిర్మలతో అంత చనువుగా ఎందుకుంటుంది. ఆలోచిస్తూ కూర్చున్న శ్రీ రామ్మూర్తి ఒక్కసారి లేచి నిల్చున్నాడు. పెద్ద కెరటం ఒకటి వస్తోంది. శ్యామలకాని నిర్మలకాని అదేం గమనించలేదు. పరుగెత్తుకు ముందుకు వెళ్ళిన శ్రీరామ్మూర్తి అనాలోచితంగా ఇద్దర్నీ చెరోచెయ్యీ పట్టుకుని వెనక్కులాగాడు. ఐనా అప్పటికే వాళ్ళ బట్టలు చాలా తడిసిపోయాయి.

ఏం జరిగిందో తెలిసేసరికి నిర్మల సిగ్గుతో కుంచించుకు పోయింది. శ్రీరామ్మూర్తి సరేసరి! భార్య ముఖంలోకి చూడలేక ఎటో చూస్తూ ఊరుకున్నాడు.

సరిగ్గా సమయానికి ఆయన రాకపోతే మనిద్దరం పూర్తిగా స్నానాలు చేసేవాళ్ళం' వంగి కుచ్చిళ్ళు పిండుకుంటూ అంది శ్యామల.

'అమ్మయ్య!!' అనుకున్నాడు శ్రీరామ్మూర్తి.

నిర్మలను బస్సెక్కించి ఇంటికి బయల్దేరారు శ్యామలా శ్రీరామ్మూర్తీ.

'మీ నిర్మల చాలా మంచిదండీ' అంది శ్యామల భర్త ప్రక్కన సర్దుకుని కూచుంటూ రిక్షాలో.

గతుక్కుమన్నాడు శ్రీరామమూర్తి నవ్వు ముఖం పెట్టుకుని.

ఇంటికెళ్ళాక కూడా శ్యామల నిర్మలను పొగుడుతూనే ఉంది.

'మీరు చాలా మంచివారుట. నిర్మల చెప్పింది' అంది భర్త కంచంలో పెరుగు వడ్డిస్తూ.

శ్రీరామ్మూర్తికి మతిపోయింది. శ్యామల కాని తన్ను పరీక్షచెయ్యడం లేదుకదా?

'ఆఫీసులో అందరూ అలాగే అనుకుంటారులే' అన్నాడు నవ్వటానికి ప్రయత్నిస్తూ.

'అవునుకాని అసలు నిర్మల సంగతి నాకెప్పుడూ చెప్పనేలేదేమండీ' శ్రీరామ్మూర్తి గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్టయింది.

'భగవంతుడా ఇప్పుడేందారి?' అనుకున్నాడు మనసులో.

'మాకుమట్టుకు పెద్ద పరిచయమేముంది శ్యామలా! ఏదో ఒకే ఆఫీసులో పని చేస్తున్నాం అంతే!'

ఈ సమాధానం శ్యామలకంతగా రుచించలేదు. శ్రీరామ్మూర్తి అదేమీ పట్టనట్లుగానే చెయ్యి కడుక్కుని లేచిపోయాడు.

రోజులు నెమ్మదిగా గడుస్తున్నాయి. ప్రకాశం ఏవో విసుర్లు విసురుతూనే ఉన్నాడు. శ్రీ రామ్మూర్తి వింటూనే ఉన్నాడు. నిర్మల రెండుసార్లు శ్రీరామ్మూర్తి ఇంటికికూడా వెళ్ళివచ్చింది.

శ్యామల తరపు బంధువుల యింట్లో ఎవరికో పెళ్ళి అని శుభలేఖ వచ్చింది ఓనాడు. శ్యామలను తనూ కలిసి తప్పక రమ్మని ప్రత్యేకంగా ఉత్తరంకూడా వచ్చింది.

శ్రీరామ్మూర్తికి [illegible] మాత్రం ఊరు పంపించాడు.

* * *

ఆరోజు ప్రొద్దుటే ఆఫీసుకుపోయి తన సీటులో కూర్చుని పని చేసుకుంటున్న శ్రీరామ్మూర్తి, గాజుల చప్పుడు విని తల పైకెత్తి చూశాడు.

నిర్మల! తలంటిపోసుకున్న జుట్టు ఒదులుగా జడ వేసుకుంది. లేత నీలంరంగు షిఫాన్‌చీర. అదేరంగు జాకెట్‌తో చూడ ముచ్చటగా ముస్తాబయ్యింది. చిరునవ్వుతో నిలబడి ఉంది.

శ్రీరామ్మూర్తి అలాగే చూస్తూ ఉండిపోయాడు.

నిర్మల సిగ్గుపడింది. సిగ్గు భారంతో ఆమె కళ్ళు క్రిందికి వాలిపోయాయి. మరుక్షణంలో సర్దుకుంటూ 'మూర్తిగారూ ఈరోజు మా యింటికి రావాలి మీరు' అంది నెమ్మదిగా. శ్రీరామ్మూర్తి తేరుకున్నాడు.

'ఎందుకు నిర్మలా?'

నిర్మల చిరునవ్వుతో చెప్పింది తన పుట్టిన రోజని.

వెనుకనుంచి ఎవరో దగ్గారు.

ఇద్దరూ ఒకేసారి వెనక్కి చూశారు.

ప్రకాశం! మళ్ళీ దగ్గి గొంతుక రాసుకుంటున్నాడు.

'మర్చిపోకండేం' అని చెప్పి నిర్మల తన సీట్లోకి వెళ్ళింది.

చూడద్దనుకుంటూనే ఆమె వెళ్ళినవైపు చూశాడు శ్రీరామ్మూర్తి.

'ఎంత అందంగా నడుస్తుంది' అనుకుని తన పనిలో మునిగాడు.

మధ్యాహ్నం పెర్మిషన్ తీసుకుని వెళ్ళిపోయింది నిర్మల. వెళ్తూ మరోసారి చెప్పిపోయింది శ్రీరామ్మూర్తికి తప్పకుండా రావాలని.

నిర్మల అటు వెళ్ళగానే ప్రకాశం శ్రీరామ్మూర్తి దగ్గర కొచ్చాడు.

'ఏంభాయ్ ఏమంటోంది చిలక!' బల్లమీద పైళ్ళు ప్రక్కకుతోసి కూర్చుంటూ అడిగాడు.

శ్రీరామ్మూర్తి ఏం మాట్లాడలేదు.

'ఇవాళ ఇంత స్ట్రిక్ట్‌గా తయారయిందేమి?' మళ్ళీ ప్రకాశమే అన్నాడు. ఈ మాట బాగా పనిచేసింది శ్రీరామ్మూర్తిమీద.

'ఈ రోజు ఎంతబాగుంది నిర్మల!' తనలో తనే అనుకున్నాడు.

'ఏమయ్యా మాట్లాడవ్. కలల్లో మునిగి పోయావా ఏమిటి?'

'ప్రకాశం నువ్వు నీపనిచూసుకో పుణ్యముంటుంది.'

విసుగ్గా అన్నాడు శ్రీరామ్మూర్తి ఆలోచనలనుంచి తేరుకుంటూ. నవ్వుకుంటూ లేచి పోయాడు ప్రకాశం.

శ్రీరామ్మూర్తికిక పనితోచలేదు.

నిప్పులేనిదే పొగెందుకు వస్తుంది? ఏం లేందే ప్రకాశం ఎందుకిలా మాట్లాడతాడు పార్టీకి తనొక్కడినే ఎందుకు పిలిచింది? శ్రీరామ్మూర్తి బుర్రలో ఆలోచనలు రైలింజనులా పరుగెడుతున్నాయి

'తను అందగాడన్నమాట నిజమే. ఏ ఉద్దేశ్యమూ లేకపోతే ఎందుకంత ఇష్టం నిర్మలకు తనంటే? ఆ రోజు బీచ్‌లో సంఘటన గుర్తొచ్చిందది. ఆమెస్పర్శ ఎంత హాయిగా ఉంది. తప్పకుండా వెళ్ళాలి. ఈ రోజు సంగతేమిటో తేల్చుకోవాలి.'

ఆఫీసునుంచి త్వరగా ఇంటికెళ్ళి నీట్‌గా తయారయ్యాడు శ్రీరామ్మూర్తి. చాలా హుషారుగా బయల్దేరాడు నిర్మలింటికి.

గుమ్మంలోనే ఎదురయింది నిర్మల. చిరునవ్వుతో స్వాగతం చెప్పింది. మీకోసమే ఎదురు చూస్తున్నానంది. శ్రీరామ్మూర్తికి మాటలు ఎంతో హాయనిపించాయి.

కూర్చోండి మూర్తిగారూ అంటూ కుర్చీ చూపింది. అంతసేపూ ఆమెనే చూస్తున్న శ్రీరామ్మూర్తి కూర్చున్నాడు మాట్లాడకుండా.

'అమ్మదంతా చాదస్తం. నాకోసం దేవుడికి దండంపెట్టి రావడానికి గుళ్ళోకి వెళ్ళింది.' అంది నిర్మల నవ్వుతూ.

శ్రీరామ్మూర్తికి చాలా సంతోషం కలిగింది.

'మాట్లాడకుండా కూర్చుండిపోయారేం ఉండండి టిఫిన్ పట్టుకొస్తాను' గబగబా లోపలికి వెళ్ళింది నిర్మల.

శ్రీరామ్మూర్తి తేరుకున్నాడు. అన్నట్టు తాను ప్రజెంటేమీ తీసుకురాలేదు నిర్మలకేం ఇవ్వాలి? నేనే నీప్రజెంటును నిర్మలా అనాలి అనుకున్నాడు సర్దుకునికూర్చుంటూ.

ఒక ప్లేటులో ఏపిల్‌ముక్కలూ మరో ప్లేటులో స్వీట్, హాటూ పట్టుకొచ్చింది నిర్మల.

శ్రీరామ్మూర్తి ముందున్న బల్లమీద పెడుతూ 'తీసుకోండి మంచినీళ్ళు పట్టుకొస్తాను' అంటూ లోపలకు వెళ్ళింది.

శ్రీరామ్మూర్తి నవ్వుకున్నాడు. ఎంత తెలివైంది! అసలు తనే తెలివితక్కువవాడు. ఇన్నాళ్ళూ ఆమె ఆంతర్యం కనిపెట్టలేక పోయాడు.

నిర్మల మంచినీళ్ళు తీసుకు వచ్చి పెడుతూ 'అరే! అలాగే కూర్చుండి పోయారేం! తీసుకోండి' అంది ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంటూ.

శ్రీరామ్మూర్తికి ఏం మాట్లాడాలో తెలియలేదు. 'మరి మీకో' అన్నాడెలాగో. 'నేనూ తెచ్చుకుంటా ముందు మీరు ప్రారంభించండి' ప్లేట్లు ముందుకు జరిపింది.

శ్రీరామ్మూర్తికి వళ్ళు తెలియలేదు.

వెనక్కి తీసుకుంటున్న నిర్మల చెయ్యి చటుక్కున పట్టుకున్నాడు.

'నువ్వు చాలా అందంగా ఉన్నావు నిర్మలా' అతని కంఠం వణుకుతోంది.

బిత్తరపోయింది నిర్మల. 'ఏమిటండీ ఇది' చెయ్యి విడిపించుకోబోయింది.

పట్టుకున్న చెయ్యి విడవకుండా లేచి నిల్చుని 'నిన్ను నేను ప్రేమిస్తున్నాను నిర్మలా' అన్నాడు ఆమెను దగ్గరకు లాక్కుంటూ.

ఒక్క ఉదుటున చెయ్యి విడిపించుకుంది నిర్మల. మరుక్షణంలో శ్రీరామ్మూర్తి ఎడమచెంప చురుక్కుమంది.

శ్రీరామ్మూర్తి కళ్ళు పూర్తిగా తెరుచుకున్నాయి.

నిర్మల కోపంతో వూగిపోతోంది. ఆమె కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరుగుతున్నాయి.

'సిగ్గులేదూ ఆమాటలనడానికి? మీకె

బుద్ధెలా పుట్టింది? పశ్చాత్తాపాలని నన్ను ఎందు కింతవని చేస్తారా?'

నిరుత్తరుడయ్యాడు శ్రీరామ్మూర్తి.

'ఆఫీసులో ఉన్నవాళ్ళందరిలోకీ మంచి వారనుకున్నాను. ఒంటరిగా ఉన్న ఆడదంటే వీళ్ళకింత చులకనా? ఎప్పటికప్పుడు వెకిలి చేష్టలతో అవమానపరుస్తున్న వాళ్ళందరికీ విచారేం తెలిసిపోయారు? నా నమ్మకాన్ని తిరగాడిదపాలుచేసి నా జీవితం నాశనం చెయ్యచూశారు. ఇది వింటే శ్యామల ఎంత బాధపడుతుందో ఆలోచించారా?'

శ్రీరామ్మూర్తి మైకం వదిలిపోయింది. ఎంతసేపని చూశాడు. ఎవరో వెధవలన్న మాటలతో మతిభ్రమించిన వాడిలా ప్రవర్తించాడు.

'నన్ను క్షమించు నిర్మలా!' ఒక్క ఉదుటున ముందుకు వెళ్ళి ఆమె రెండు చేతులతో పట్టుకున్నాడు.

'నన్ను క్షమించు! ఈ క్షణం నుంచి నువ్వు నా చెల్లెలివి. నమ్ము నిర్మలా' రుద్ధమైన కంఠంతో అన్నాడు.

నిర్మల చేతులు విడిపించుకుంది.

'నాకు బుద్ధి చెప్పావు నిర్మలా! నా కళ్ళను కప్పిన తెర తొలగిపోయింది. వెళ్తున్నాను' అంటూ ముందుకు నడిచాడు.

'ఆగండి నన్ను నిజంగా సోదరిగా ఎంచే మాటైతే ఫలహారం తిని నన్ను ఆశీర్వదించండి' కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ అంది నిర్మల.

శ్రీరామ్మూర్తి వెనక్కి వచ్చాడు నిర్మల తల మీద చెయ్యివేసి 'సౌభాగ్యవతిగా వర్ధిల్లు చెల్లీ! అన్నాడు ఆప్యాయతగా.

నిర్మల పెదవులమీద మందహాసం చిందులాడింది.

'రా అన్నయ్యా!' అంటూ శ్రీరామ్మూర్తి చెయ్యిపట్టుకుని కుర్చీలో కూర్చోబెట్టింది.

చటుక్కున మెలకువ వచ్చింది శ్రీరామమూర్తికి. గదిలో బెడ్‌లైట్ డిమ్‌గా వెలుగుతుంది. లేచి కూర్చున్నాడు.

'అమ్మయ్య! అంతా కలేకదా!'

దుప్పటి తీసి కప్పుకుంటూ 'వెధవ! బుర్రంతా పాడుచేశాడు' అని తిట్టుకున్నాడు ప్రకాశాన్ని.


'చక్కెర' కలుపని తియ్యని పానీయములు




స్పెన్సర్ వారి
ఆరెంజ్
జింజర్
లెమన్
కోలా

'సాక్రిన్' కూడా కలుపనివి
ఆలిండియా డయబిటిక్
అసోసియేషన్
వారిచే ఆమోదింపబడినవి.



బహు కల్పం (అనేక రూపములుగం)
బహు గుణం (అనేక ప్రయోజనములు)
సంపన్నం (సంతృప్తిని కలిగించు)
సౌభాగ్యం (ఉపయోగమున కనువుగానుండు)

ఆయుర్వేద, సిద్ధ, యునాని ఔషధములను తయారుచేయుట కనుసరించవలసిన పద్ధతి పద సంపత్తి వాటి రూపములు విభిన్నముగానుండవచ్చును. అనగా మాత్రలు, భస్మములు, ద్రావకములు మొదలగునవి. అనేక వ్యాధుల నివారణ కుపయుక్తముగాను, మంచి రుచి వాసనతో కూడి సంతృప్తికరముగా ఉపయోగించుట కనుగుణముగా నుండవలెను. శ్రేష్ఠమైన, నమ్మకమైన ఆయుర్వేదం, సిద్ధ, యునాని ఔషధాల సేవనవల్ల చిరాయురారోగ్యాలు సాధ్యము.

ది ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్స్ కో-ఆపరేటివ్ ఫార్మసీ & స్టోర్స్ లిమిటెడ్
అడయార్, మద్రాసు-20 టెలిఫోన్ 71013/14.

